## రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము: నరసరావుపేట

ఆర్.సి. నెం.4443 /2015 / సి                                తేది. 12 /11/2015

## అవార్డు ఎంక్వయిరీ నోటీసు

(2013 వ సంవత్సరము 30వ చట్టము వలన భూసేకరణ , పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్ట పరిహారం, పొందే హక్కు, పారదర్శకత చట్టములో సెక్షన్21(1) మరియు 22 క్రింద నోటీసు)

చట్టము 30/2013 ననుసరించి క్రింది షెడ్యూలులో పొందుపరిచిన గుంటూరు జిల్లా శావల్యాపురం మండలము కనుమర్లపూడి గ్రామములోగల య.3.31 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనముల నిమిత్తం అనగా నడికుడి – శ్రీకాళహస్తి క్రొత్త రైల్వే బిజి లైను (308.7 కి.మీ) నిర్మాణము కొరకు డిప్యూటి చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, వరల్డ్ క్లాస్ స్టేషన్ ప్రాజెక్ట్ , సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు నిర్మించుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము సేకరించదలుచుకున్నందున **అవార్డు ఎంక్వయిరీ నోటీసు** ఇవ్వడమైనది. చట్టములోని సెక్షన్ **11(1)** ప్రకారం ప్రాధమిక ప్రకటన గజిట్ నెం.80.ది.28.07.2015 న, ప్రాంతీయ వార్తపత్రికలు 1) సాక్షి ది. 1-8-15న మరియు 2) ఆంధ్రజ్యోతి

ది. 1-8-2015 న యందు మరియు లోకాలిటీ నందు ది 1-8-2015 న ప్రచురించబడినది. సెక్షను **19(1)** ప్రకారం రూఢి ప్రకటన గజిట్ నెం 106,ది. 31.10.2015న, ప్రాంతీయ వార్తపత్రికలు 1) ఆంధ్రజ్యోతి ది. 6-11-2015న మరియు 2) సాక్షి ది. 6-11-2015 న యందు మరియు లోకాలిటీ నందు ది. 6-11-2015 న ప్రచురించబడినది.

ఈ భూములందు ఆసక్తి గల వ్యక్తులు స్వయముగాగాని, అధీకృత ప్రతినిధి ద్వారాగాని ది. 16-12-2015 ఉదయము/సాయంత్రము 11.00గం.లకు భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నరసరావుపేట వారి ఎదుట హాజరై ఈ క్రింద ఉదహరించిన భూములయందు తమకు గల ఆసక్తిని స్వయంగా గాని, ప్రతినిధి ద్వారాగాని రాత పూర్వకంగా తెలియ చేయుచూ, పరిహారము పొందుటకు తమకు గల అర్హత వివరాలు, సెక్షన్ 12 మరియు 20 ప్రకారం జరిగిన భూ కొలతల విషయమై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో మరియు ఇతరులు ఎవరికైనా ఈ భూములయందు కౌలుదారుగా గాని తాకట్టు సంబంధించి గాని హక్కులున్నట్లు భావించినచో, రాబోవు మూడుసం.ల వరకు వారికేమైనా అద్దెలు వాటాలు రావలసిఉన్నచో అటువంటి వివరాలన్నీ వాంగ్మూలం ద్వారా తెలియజేయవలెను.

### షెడ్యూల్

**మండలము: శావల్యాపురం**                                **గ్రామము: కనుమర్లపూడి**

| వ. నెం | సర్వే .నెం | మొత్తము విస్తీర్ణము ఏ.సెంట్లు | సర్వే. సబ్ డివిజన్ నెం | భూ సేకరణ కొరకు పడిన విస్తీర్ణము | భూ స్వభావము | పట్టాదారు /అనుభవదారు | సరిహద్దులు | | | | చెట్లు మరియు కట్టడములు వివరములు ఉన్నచో |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తర సర్వే.నెం. | దక్షిణ సర్వే. నెం. | తూర్పు సర్వే. నెం. | పడమర సర్వే. నెం. | |
| 1 | 2 | 3 | | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 388 | 1.68 | 388-2 | 0.21 | ప్రభుత్వ పుంజ | పాలడుగు నాగేంద్రం w/o తిప్పారావు | 388/1 | 391/3 | 391/5 | 387/4 , 387/3 | |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 390/2-2 | 1.56 | 390/2-2A | 0.30 | ప్రభుత్వ పుంజ | ముట్లూరి మోహన్ దాస్ S/o నారాయణ | 374 | 390/3 | 390-2-2B | 390/2-1 | |
| | | | 390/2-2B | 0.66 | ప్రభుత్వ పుంజ | చెరుకూరి సత్యనారాయణ s/o కోటయ్య | 390/1 | 390/3 | 390-2-2C | 390/2-2A | |
| | | | 390/2-2C | 0.56 | ప్రభుత్వ పుంజ | మార్నేని నాగేశ్వర రావు s/o కోటయ్య | 387/3 | 390/3 | 391/3 | 390/2-2B | |
| 3 | 391/3 | 1.28 | 391/3 | 1.28 | ప్రభుత్వ పుంజ | మార్నేని సత్యనారాయణ s/o కోటయ్య | 389, 387/3, 388 | 391/2 | 391/7 | 390/2 | |
| 4 | 391/6 | 1.50 | 391/6-2 | 0.30 | ప్రభుత్వ పుంజ | దప్పిలి బాల వెంకట రెడ్డి s/o వెంకట రెడ్డి | S.No 11 of Potluru Village | 391/7 | 391/7 | 391/5 | |
| | | | మొత్తం విస్తీర్ణం | 3.31 | | | | | | | |

రెవిన్యూ డివిజినల్ అధికారి,
నరసరావుపేట.

**నోటు:** ఆసక్తి గల వ్యక్తులు పరిహారము క్లెయిమ్ చేయుటకు నిరాకరించిన ఎడల లేక హెచ్చుపరిహారము కోరుతూ ఇవ్వబడిన పరిహారము తీసికొనుటకు నిరాకరించిన ఎడల, లేక భూమి హక్కులు మరియు భాగస్వామ్య పరిష్కారములు లేక పరిహారము వాటాలు తేలని ఎడల చట్టములోని సెక్షన్ 65, 76 మరియు 77 ప్రకారము చర్యలు తీసుకోనబడునని తెలియజేయడమైనది.